క్లుప్తంగా

ప్రజలకు అందుబాటులో ఎస్‌బీఐ సేవలు



చెక్కు అందజేస్తున్న అమిత్‌జిగ్‌రావ్

చౌటుప్పల్ : ఎస్‌బీఐ సేవలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ సీజీఎం అమిత్‌జిగ్‌రావ్ తెలిపారు. మండల పరిధిలోని ఆరెగూడెంలో శనివారం సంధ్యా శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్‌బీఐ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా బీమా, రుణ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో సీఐ మల్లిఖార్జున్‌రెడ్డి, సర్పంచ్ మునగాల ప్రభాకర్‌రెడ్డి, డీజీఎం వినోద్‌కుమార్‌సిన్హా, కృష్ణమోహన్, రేఖచైసాని, ప్రమోద్, ప్రవీణ్‌బోయల్, ఆకాంక్ష, హరిణి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు జీనియస్ విద్యార్థులు



మెమొంటోలు అందజేస్తున్న శ్రీనివాస్

భువనగిరి : పట్టణంలో ఈనెల 22న నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో పట్టణంలోని జీనియస్ హైస్కూల్‌కు చెందిన సీహెచ్ అభిరాంరెడ్డి, వర్షిత్‌వర్మ, సాయిశాహులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల డైరెక్టర్ పడాల శ్రీనివాస్ శనివారం తెలిపారు. వారు ఈనెల 28, 29వ తేదీల్లో మేడ్చల్ జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా తరఫున పాల్గొననున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాలలో ఆయన మెమొంటోలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ఏఓ రవి, కోచ్ శ్రీకాంత్ ఉన్నారు.

మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

భువనగిరి : మండలంలోని చందుపట్ల గ్రామంలో హెల్త్ సబ్‌సెంటర్ భవన నిర్మాణానికి రూ.20లక్షలు నిధులు మంజూరు చేసినందుకుగాను శనివారం రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చిత్రపటానికి గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ చిన్నం పాండు, ఎంపీటీసీ బొక్క కొండల్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు దంతూరి సత్యనారాయణ, కృష్టయ్య నాయకులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ విజయలక్ష్మి

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని 12వ వార్డులో చేపట్టిన అండర్ డ్రెయినేజీ పనులను శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్ దేవరాయ కుమార్, శ్రవన్, గణేశ్ ఉన్నారు.

పొదుపు పథకాలపై ప్రచారం

రామన్నపేట : తపాలశాఖ నూతనంగా అమలు చేస్తున్న పొదుపు పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ నార్త్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ రవి కోరారు. శనివారం మండలంలోని కొమ్మాయిగూడెంలో పొదుపు పథకాల ప్రచారంలో భాగంగా ఏక్ దిన్ మే ఏక్ కరోడ్ అకౌంట్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జెల్లెల లక్ష్మీపెంటయ్య, మెయిల్ ఓవర్సీస్ వెంకటేష్, మతిన్, గౌస్, సాయిరాం ఉన్నారు.

సత్యనారాయణకు నివాళి



నివాళులర్పిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాలభాస్కర్‌రావు

భువనగిరి : పట్టణంలోని జిల్లా కోర్టు ఆవరణంలో అక్కినేపల్లి సత్యనారాయణ 101వ జయంతిని శనివారం న్యాయవాది సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాలభాస్కర్‌రావు హాజరై సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో జడ్జి మారుతి, పీడీఎం నాగేశ్వర్‌రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశవరెడ్డి, సీనియర్ న్యాయవాది బాలకృష్ణారెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

వైభవంగా భద్రావతీదేవి కల్యాణం



రామన్నపేట : వెల్లంకిలో పూజల్లో పాల్గొన్న గ్రామస్తులు

రామన్నపేట : మండలంలోని సిరిపురం, వెల్లంకి, జనంపల్లి గ్రామాల్లో భద్రావతీదేవి శ్రీ భావనారాయణ(భావనారుషి) స్వామి కల్యాణ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. ఎదుర్కోళ్ల కార్యక్రమం అనంతరం అర్చకులు శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. మహిళలు అమ్మవారికి వడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. సిరిపురంలో జరిగిన భద్రావతీదేవి కల్యాణంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, సర్పంచ్‌లు ఎడ్ల మహేందర్‌రెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, రేఖ యాదయ్య, ఎంపీటీసీలు ఎర్రోళ్ల లక్ష్మమ్మ, మహేందర్‌రెడ్డి, రమేష్, ఆలయ చైర్మన్ వనం సత్తయ్య, ఉపసర్పంచ్ దాసిరెడ్డి శ్రవన్ కుమార్‌రెడ్డి, రామేశ్వరం, దాతలు సుదర్శన్, కృష్ణ, నిరంజన్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

నీర్నెములలో అగ్నిగుండాల మహోత్సవం

మండలంలోని నీర్నెములలో శ్రీ గౌరీ సహిత చంద్రశేఖరస్వామి బ్రహ్మోత్సవాలల్లో భాగంగా శనివారం అగ్నిగుండాల మహోత్సవాన్ని నిర్వహించారు. భక్తులు అగ్నిగుండాల నుంచి నడిచి తమభక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, ఉపసర్పంచ్ చల్ల అనితసత్యప్రకాష్, వార్డుసభ్యులు కన్నెబోయిన పద్మ, మహేష్, మాజీసర్పంచ్‌లు ఎల్లయ్య, పద్మానర్సింహ పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో కల్యాణానికి హాజరైన భక్తులు



తాళిబొట్టు చూపుతున్న అర్చకుడు

శ్రీశ్రీశ్రీ భద్రావతిదేవి భావనాఋషి కల్యాణం

చౌటుప్పల్ : పట్టణంలోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవాలయ 37వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం రెండో రోజుకు చేరాయి. అందులో భాగంగా శ్రీశ్రీశ్రీ భద్రావతిదేవి భావనాఋషి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడి రాజు, ఆలయ అధ్యక్షుడు గోశిక నర్సింహ, ప్రధాన కార్యదర్శి గోశిక భావనాఋషి, కందగట్ల భిక్షపతి, నర్సింహ, గంజి వెంకటేశం, బడుగు సుజాత, హరికృష్ణ, రాజు ఉన్నారు.

ఘనంగా లక్ష గాయత్రి మహాయజ్ఞం

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని శ్రీమార్కండేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం లక్ష గాయత్రి మహాయజ్ఞాన్ని ఘనంగా నిర్వహించారు. రాత్రి నిర్వహించిన శ్రీ భద్రావతీ, భావనారుషిల కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, దేవాలయ కమిటీ చైర్మన్ బడుగు చండీకేశ్వర్, ఉపాధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, కార్యదర్శి రుద్ర బాలరాజు, కోశాధికారి రాజారమేశ్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా మార్కండేయ కల్యాణం

సంస్థాన్ నారాయణపురం : మండలంలో కేంద్రంలోని శ్రీ మార్కండేయ కల్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్-స్వాతి దంపతులు, సర్పంచ్ శ్రీహరి, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఆలయ నిర్వాహకులు, తదితరులు

తెలంగాణపై వివక్ష చూపుతున్న కేంద్ర ప్రభుత్వం

● ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : సంక్షేమ పాలనతో ప్రజల హృదయాలను గెలిచిన సీఎం కేసీఆర్ మీద ఉన్న అక్కసుతోనే కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా తెలంగాణ పట్ల వివక్షత చూపుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం మండలంలోని బాచుప్పలలో రూ. 20లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే మరోమారు కేసీఆర్‌ను సీఎంగా ఎన్నుకోవాలని అన్నారు. బాచుప్పల-పల్లివాడ రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరైనట్లు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొక్క కృష్ణవేణి పురుషోత్తంరెడ్డి,



గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, జెడ్పీటీసీ పున్న లక్ష్మి, ఎంపీటీసీ దోమల సతీష్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ ఎన్.భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ కె.శ్రీనివాస్‌గౌడ్, ఉపసర్పంచ్ బొబ్బిలి శిల్ప, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎం.ఉదయ్‌రెడ్డి, పి.మల్లేశం, మాధవరెడ్డి, సత్యనారాయణ, ఎల్లయ్య, కళమ్మ, సైదులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలి



మాట్లాడుతున్న గూడూరు నారాయణరెడ్డి

భువనగిరి : బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని పార్టీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వడాయిగూడెంలో బీఎంఎస్ కార్మికులు, గ్రామప్రజలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చినా వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం గ్రామంలోని బుగ్గ పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, మండల కార్యదర్శి మాటూరి ఉపేందర్‌గౌడ్, బీఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.రాజిరెడ్డి, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి చుక్కల శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షుడు బబ్బూరి సురేష్, రాము, రాజు, రామారావు, భాను, మంగ, మమత పాల్గొన్నారు.

బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని ధర్నా

ఆలేరు : గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం కోసం 2023 వార్షిక బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజు మాట్లాడుతూ.. ఆలేరు ప్రాంతానికి సాగు, తాగునీరు అందించే గంధమల్ల రిజర్వాయర్ పనులు చేపడతామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని, 8ఏళ్ల గడిచినా పనులు ప్రారంభించలేదని విమర్శించారు. ధర్నాలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎంఏ ఇక్బాల్, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్,



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

సీఐటీయూ మండల కన్వీనర్ మొరిగాడి రమేష్, సీపీఎం నాయకులు సూదగాని సత్యరాజయ్య, పాలు, మల్లేష్, తులశయ్య, గణేష్ పాల్గొన్నారు.

ప్రధాని మోదీ పాలనలోనే పల్లెల అభివృద్ధి



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఆత్మకూరు(ఎం) : ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనలోనే ప్రతి పల్లె అభివృద్ధి చెందుతుందని బీజేపీ పార్లమెంట్ మాజీ కన్వీనర్ తుమ్మల మురళీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని రేగులకుంట నుంచి మొరిపిరాల వరకు ప్రధానమంత్రి సడక్ యోజన పథకం నిధుల కింద రూ.34లక్షలతో నిర్మాణం అవుతున్న బీటీ రోడ్డును శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి మారుమూల గ్రామానికి విద్య, వైద్యం, రవాణా వసతులు మెరుగుపరచడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు దయ్యాల కుమారస్వామి, నాయకులు పల్లపు విజయ్, కాశీనాథ్, సత్తిరెడ్డి, మత్స్యగిరి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లగిరిలో వైద్యశిబిరం

చౌటుప్పల్ : మండలంలోని ఎల్లగిరిలో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని గ్రామసర్పంచ్ రిక్కల ఇందిరసత్తిరెడ్డి శనివారం ప్రారంభించారు. అదే విధంగా ధర్మోజిగూడెం ప్రాథమిక పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైద్యుడు శశిధర్, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, జి.వెంకటేశ్వర్లు, వి.వంశీ ఉన్నారు.

పదోన్నతుల సీనియారిటీ జాబితాను సరిచేయాలి

భువనగిరి : ఉపాధ్యాయ పదోన్నతులకు సంబంధించి వెబ్‌సైట్‌లో పొందుపరిచిన సీనియారిటీ జాబితాను సరిచేయాలని కోరుతూ పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం డీఈఓ కె.నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం సంఘం జిలా అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ.. వెబ్‌సైట్‌లో పొందుపరిచిన సీనియారిటి జాబితాలో మార్పులు, మెరిట్ ఆధారంగా సరిచేసి పదోన్నతులు చేపట్టి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం కార్యదర్శి బింగి భాస్కర్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించాలి

మోత్కూరు : పదోతరగతిలో విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించాలని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి కె.యాదయ్య అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని బీసీ బాలికల సంక్షేమ వసతిగృహాన్ని ఆయన సందర్శించి విద్యార్థినులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఆయన వెంట వార్డెన్ ప్రసన్నకుమారి, తదితరులు ఉన్నారు.

బాలుర వసతిగృహం తనిఖీ

ఆలేరురూరల్ : మండలంలోని కొలనుపాక సాంఘీక సంక్షేమ బాలుర వసతిగృహాన్ని షెడ్యూల్డు కులాల అభివృద్ధి జిల్లా అధికారి జయపాల్‌రెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

కాల్వ పనుల పరిశీలన

ఆత్మకూరు(ఎం) : మండలంలోని సర్వేపల్లి వద్ద కొనసాగుతున్న బునాదిగాని కాల్వ పనులను సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పల ముత్యాలు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాల్వ పూర్తి కోసం గతంలో సీపీఐ ఆందోళన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కాల్వను పూర్తి చేయించి రైతులకు సాగునీరు అందించడానికి సొంత నిధులతో ముందుకు రావడం శుభపరిణామంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట నాయకులు జక్క దయాకర్‌రెడ్డి, మారుపాక వెంకటేషం తదితరులు ఉన్నారు.

బునాదిగాని పనులు పూర్తి చేయాలి

మోటకొండూర్ : మండలంలోని కాటేపల్లి నుంచి నాంచారిపేట వరకు ఉన్నా బునాదిగాని కాలువ వెడల్పు పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఏళ్లు గడుస్తున్నా నేటికి పనులు పూర్తి కావడం లేదన్నారు. అనంతరం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బొడిగె సుదర్శన్, పశువుల నరసింహ, రాధమ్మ, సుగుణ, సత్తమ్మ ఉన్నారు.

శ్మశానవాటికకు స్థలం కేటాయించాలి

బీబీనగర్ : మండల కేంద్రంలో ముస్లింలకు శ్మశాన వాటికకు స్థలం కేటాయించేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకోవాలని వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అతహర్ కోరారు. శనివారం స్థానికంగా నిర్వహించిన ముస్లింల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో షకీల్, వాహెద్, అసద్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల అందజేత

ఆలేరురూరల్ : పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో పదోతరగతి విద్యార్థులకు శనివారం దిశ శరణ్య సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ చైర్మన్ చింతల సాయిబాబ ఈశ్వరీబాయి 85వ జయంతి సందర్భంగా జనరల్ నాలెడ్జి పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఇందిర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

సంస్థాన్ నారాయణపురం : బీసీ కులగణన చేపట్టాలని బీఎస్పీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు శనివారం కోటి సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అందోజు శంకరాచారి, ఏర్పుల అర్జున్, బొట్ట శివ, పరమేశ్, నర్సింహ, పద్మ, వెంకటయ్య ఉన్నారు.

యాదగిరిగుట్ట ఆర్టీసీ డీఎంకు వినతి

మోత్కూరు : యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపోకు చెందిన బస్సును మండలంలోని పాలడుగులో నైట్‌హాల్ట్ పునరుద్ధరించాలని కోరుతూ శనివారం గుట్ట డిపోలో మేనేజర్ బందారపు శ్రీనివాస్ గౌడ్‌కు స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. రద్దయిన పాలడుగు నైట్‌హాల్ట్ బస్సును తిరిగి కొనసాగించాలని కోరారు.

గ్రంథాలయం ఏర్పాటు చేయాలని..

మండలంలోని పాలడుగులో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం జిల్లా కార్యాలయంలో గ్రంథాలయం అధికారి మధుసూదన్‌రెడ్డికి గ్రామ సర్పంచ్ మరిపెల్లి యాదయ్య వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, గ్రామ పెద్దలు మిడిదొడ్డి పురుషోత్తం, మహేష్ పాల్గొన్నారు.

చేనేత సమస్యలపై..

భూదాన్‌పోచంపల్లి : హైదరాబాద్‌లో రాష్ట్ర చేనేత, జౌళీ శాఖ కమిషనర్ బుద్ధప్రకాశ్‌ను పోచంపల్లి చేనేత టై అండ్ డై అసోషియేషన్ అధ్యక్షుడు తడక రమేశ్ ఆధ్వర్యంలో శనివారం నాయకులు కలిసి చేనేత సమస్యలను విన్నవించారు. నిఫ్ట్ ద్వారా యువ చేనేత కళాకారులకు నూతన ఇక్కత్ డిజైన్లలో శిక్షణ ఇవ్వాలని కోరారు. టెస్కో చేనేత వస్త్రాలను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కమిషనర్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అసోషియేషన్ ప్రతినిధులు భారత లవకుమార్, శేషగిరి ఉన్నారు.

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

● విప్ గొంగిడి సునీత

యాదగిరిగుట్ట : తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో వంగపల్లి గ్రామానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి పథకం ఆడబిడ్డలకు గొప్పవరమన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలోనే ఆడబిడ్డల వివాహాలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాన్ని తీసుకువచ్చిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మిట్ట వెంకటయ్యగౌడ్, వంగపల్లి గ్రామ ఉపసర్పంచ్ రేపాక స్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు అచ్చిన కృష్ణస్వామి, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు గుర్రం శంకర్, వార్డుసభ్యులు గవ్వల సిద్దులు, కానుగు సంధ్యరాజుగౌడ్, ఎడవల్లి గాయత్రిమహేష్, చంద్రశేఖర్, అనిల్‌గౌడ్ తదితరులున్నారు.



కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న సునీత

షాపింగ్ కాంప్లెక్స్ పరిశీలన..

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి కొండకు దిగువన ఉన్న గండిచెరువు సమీపంలో నిర్మిస్తున్న దుకాణ సముదాయాన్ని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ప్రస్తుతం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అనంతరం యాదగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో 100పడకల ఆస్పత్రి నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు.

మునుగోడులో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా

● ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం : మునుగోడు నియోజకవర్గంలో నిలిచిన అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సర్వేల్, లింగవారిగూడెం, పుట్టపాక గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమ కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పుట్టపాకలో రూ.2.25కోట్లుతో సీసీరోడ్లు, అండర్ డ్రెయినేజీ, పాఠశాలలో మౌలిక వసతులు, దేవాలయంలో అభివృద్ధికి శంకుస్థాపన, సర్వేల్‌లో రూ.1.14కోట్లు, లింగవారిగూడెంలో రూ.59లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సర్వేల్‌లోని దేవాలయం అభివృద్ధికి, మెట్లబావిని రూ.50లక్షలతో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, గుత్త ప్రేంచందర్‌రెడ్డి సర్పంచ్‌లు సామల భాస్కర్, కట్టెల భిక్షపతి, సురేష్,



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

దోనూరి జైపాల్‌రెడ్డి, పావని, యాదయ్య, జక్కడి జంగారెడ్డి, రమేష్ తదితరులున్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

ఐకేపీ వీఓఏల సమస్యలు పరిష్కరించాలని ఐకేపీ వీఓఏ సంఘం సభ్యులు శనివారం మండలంలోని పుట్టపాకలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వీఓఏలకు నెలకు రూ.15వేలు గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. వినతి ఇచ్చిన వారిలో భాగ్యలక్ష్మి, కోటేశ్వర్, నాగమణి, విజయ, శాంతి తదితరులున్నారు.

పీఈటీ డిప్యుటేషన్‌ను రద్దు చేయాలి

వలిగొండ : మండలంలోని అరూర్ ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న పీఈటీ మాధవి డిప్యుటేషన్‌ను రద్దు చేయాలని పలువురు గ్రామస్తులు, పాఠశాల విద్యార్థులు శనివారం పాఠశాలకు తాళం వేసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అధికారులు పీఈటీ మాధవి డిప్యుటేషన్ రద్దు పర్చాలని, లేనిపక్షంలో వారిని బదిలీ చేసి వేరే పీఈటీని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. అందుకు స్పందించిన జిల్లా అధికారులు పాఠశాలకు ప్రత్యామ్నాయంగా మరో పీఈటీని నియమిస్తామని స్థానిక ఎంఈఓ శ్రీధర్‌ను పాఠశాల వద్దకు పంపి గ్రామస్తులకు, విద్యార్థులకు తెలపడంతో ధర్నా విరమించారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీధర్

కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు చిట్టెడి నర్సింహారెడ్డి, చిలకమర్రి విష్ణుమూర్తి, జినుకల మల్లేష్, ఆవుల అంజయ్య, నర్సింహారెడ్డి, వెంకటేశం, మల్లేశం, రమేష్, సాయికుమార్, మహేష్, నరేష్, శివరాజ్, సతీష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఉపాధిహామీ చట్టం పరిరక్షణకు పోరాడాలి



సభ్యత్వ నమోదు చేయిస్తున్న నాయకులు

మోత్కూరు : ఉపాధిహామీ చట్టం పరిరక్షణకు వ్యవసాయ కార్మికులు సంఘటితంగా పోరాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి పిలుపునిచ్చారు. మండలంలోని పాలడుగు గ్రామంలో శనివారం సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనేక పోరాటాల ఫలితంగా పేదల, వ్యవసాయ కూలీల వలసలను నివారించి ఉపాధి గ్యారెంటీ కోసం 2005లో ఆనాటి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం తీసుక రాగా నేటి ప్రభుత్వం తూట్లు పొడిచే విధంగా ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఈ చట్టాన్ని కాపాడాల్సిన పాలకులే నేడు ఎత్తివేసేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పిట్టల చంద్రయ్య, మండల కార్యదర్శి మెతుకు అంజయ్య, నాయకులు కొంపెల్లి గంగయ్య, వెండి మాధవి, వెండి చందు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

సదస్సును విజయవంతం చేయాలి

చౌటుప్పల్ : వలిగొండలో ఆదివారం జరిగే తెలంగాణ ఉద్యమకారుల జిల్లా స్థాయి ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ అధ్యక్షుడు పెద్దగోని రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అన్నా మెమోరియల్ పాఠశాల వార్షికోత్సవం

చౌటుప్పల్ : పట్టణంలోని అన్నా మెమోరియల్ పాఠశాల 20వ వార్షికోత్సవాన్ని శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో పంతంగి గ్రామ సర్పంచ్ బాతరాజు సత్యం, పాఠశాల చైర్మన్ జి.చిన్నపురెడ్డి, ప్రిన్సిపల్ సునిత, రాణిమేరి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

పశుసంపదను కాపాడుకోవాలి

చౌటుప్పల్ : రైతులు పశుసంపదను కాపాడుకోవాలని సర్పంచ్ గుర్రం కొండల్ అన్నారు. శనివారం మండలంలోని ఎల్లంబావి గ్రామంలో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్యశిబిరంలో పశువైద్యాధికారి డాక్టర్ శ్రావణ్‌కుమార్, ఉపసర్పంచ్ ఎస్.రవీందర్‌రెడ్డి, వార్డుమెంబర్ శైలజ, దివీస్ ప్రతినిధులు వెంకటరాజు, సాయికృష్ణ ఉన్నారు.

వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు : గ్రామాల్లో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు, జీవాల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మరిపల్లి యాదయ్య అన్నారు. మండలంలోని పాలడుగులో శనివారం ఏర్పాటు చేసిన పశు వైద్యశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ సంతోష్‌కుమార్, ఉపసర్పంచ్ భగవంత్, గోపాలమిత్ర ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గుండాల : మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో శనివారం ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను రెవెన్యూ సిబ్బంది పట్టుకున్నారు. గ్రామానికి చెందిన కేమిడి శ్రీశైలానికి చెందిన ట్రాక్టర్‌తో గ్రామంలోని గుబ్బ రవికి 3ట్రిప్పులకు ప్రభుత్వం నుంచి అనుమతి పొందారు. అతడికి రెండు ట్రిప్పులు పోసి 4 ట్రిప్పులను వేరే వ్యక్తులకు పోస్తున్న క్రమంలో గ్రామానికి చెందిన కొందరు యువకులు రెవెన్యూ సిబ్బందికి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఎంఆర్ఐ వెంకటేశ్వర్లు గ్రామ వీఆర్ఏను ట్రాక్టర్ వద్దకు పంపించి తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు.

బీటీరోడ్డు పనులు ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దేశ్‌ముఖి నుంచి బాటసింగారం వరకు రూ.2.95కోట్ల నిధులతో చేపట్టిన బీటీరోడ్డు పనులు శనివారం సర్పంచ్ దుర్గం స్వప్ననరేశ్‌యాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చిల్లర జంగయ్య, ఉపసర్పంచ్ దుర్గం మాధురిమశ్చేందర్ ఉన్నారు.

పార్టీ నుంచి శీలం స్వామి బహిష్కరణ

ఆలేరు : పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న శీలం స్వామిని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నుంచి బహిష్కరిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.భిక్షపతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

భువనగిరిటౌన్ : మున్సిపల్ కమిషనర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శనివారం దళిత సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ పమేలా సత్పతికి వినతిపత్రం అందజేశారు. గణతంత్ర వేడుకల్లో భువనగిరి పెద్ద చెరువు కట్టపైన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉద్దేశపూర్వకంగా అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయకుండా జెండా ఆవిష్కరించారని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతి అందజేసిన వారిలో బట్టు రామచంద్రయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, నర్సింహ, అతహర్, ప్రదీప్ ఉన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని వంగపల్లి గ్రామానికి చెందిన ముడుగుల ఆంజనేయులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అతడి కుటుంబానికి తనతో పాటు చదువుకున్న పదోతరగతి పూర్వ విద్యార్థులు శనివారం రూ.66,550 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో రాజీవ్‌గౌడ్, శేఖర్, వెంకటేష్, సుకేష్, మహేష్ ఉన్నారు.

అంజయ్యస్వామికి అవార్డు ప్రదానం

యాదగిరిగుట్ట రూరల్ : ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త జాతీయ భక్తి అవార్డు గ్రహీత, మండలంలోని కాచారం గ్రామ ఆలయ అర్చకుడు వంగపల్లి అంజయ్యస్వామికి భక్తి రంగంలో ఆయన చేసిన విశేష కృషికి గానూ డాక్టరేట్ అవార్డు శనివారం వరించింది. ఈ అవార్డును తమిళనాడు రాష్ట్రంలోని హోసూరు పట్టణ కేంద్రం, ఏషియా వేదిక కల్చర్ రిసెర్చ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇచ్చినట్లు తెలిపారు.